# Goldmedal Electricals to set up ₹ 125-cr plant in Hyderabad.

## Coverage: **: Namasthe Telangana**

*Date : August 09th, 2019*

# హైదరాబాద్‌లో గోల్డ్‌మెడల్ ఫ్యాన్ల ప్లాంట్

- రూ.125 కోట్లతో ఏర్పాటు చేస్తున్న సంస్థ

**హైదరాబాద్, ఆగస్టు 8:** ప్రముఖ ఎలక్ట్రికల్ పరికరాల తయారీ సంస్థ గోల్డ్‌మెడ్ ఎలక్ట్రికల్స్.. హైదరాబాద్‌లో ఫ్యాన్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది. రూ.125 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఈ యూనిట్ రెండు నుంచి మూడేండ్ల కాలంలో అందుబాటులోకి రానున్నది. ప్రస్తుతానికి ఈ యూనిట్‌లో ఫ్యాన్లను మాత్రమే తయారుచేయబోతున్నట్లు, ఆ తర్వాతికాలంలో గృహోపకరణాలు కూడా ఇక్కడే తయారు చేయాలనుకుంటున్నట్లు కంపెనీ డైరెక్టర్ ప్రవీణ్ జైన్ తెలిపారు. ఈ యూనిట్ వల్ల 150 మందికి ఉపాధి అవకాశాలు లభించనుందన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 40 శాతం వృద్ధితో రూ.1,400 కోట్ల ఆదాయాన్ని ఆర్జించిన సంస్థ..ఈ ఏడాది చివరినాటికి ఇది రూ.2 వేల కోట్లకు చేరుకోనున్నదన్నారు. దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న ఎలక్ట్రిక్ పరికరాల కంపెనీ వాటా 15 నుంచి 18 శాతంగా ఉన్నది. ప్రస్తుతం సంస్థకు విజయవాడ, ముంబై, రాజస్థాన్‌లలో ఉత్పత్తి కేంద్రాలు ఉన్నాయి. నిలకడైన వృద్ధిని సాధించిన తర్వాతనే సంస్థ ఐపీవోకి వచ్చే అవకాశం ఉన్నదన్న ఆయన.. రెండేండ్ల తర్వాత దీనిగురించ ఆలోచిస్తామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.